పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# జ్ఞానియైన సొలొమోను రాజు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Lazarus

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children

www.M1914.org

©2014 Bible for Children, Inc.

అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

రాజైన దావీదు గొప్ప దైవజనుడు. అతని కాలములో ఇశ్రాయేలు రాజ్యము సౌలు దినముల కంటె పదింతలు వృద్ధిచెందింది. కాని ఇప్పుడు వృద్ధాప్యముచేత దావీదులోని శక్తి సన్నగిల్లినందున అతడు పరిపాలన సరిగా చేయలేకపోతున్నాడు. అతడు అలసిపోయి రోగముచేత మరణమునకు సమీపముగా ఉన్నాడు.





దావీదు కుమారులలో
అదోనియా అనువాడు తానే
ఇశ్రాయేలీయులకు రాజు
కాబోతున్నానని ప్రజలకు
ప్రకటించుకొన్నాడు. అతని
పేరుకు అర్థము "నా ప్రభువు
దేవుడు", కాని అతడు చాలా
చెడ్డవాడు. తన తండ్రి
బలహీనుడిగా ఉండినందున
రాజ్యమును లాగుకొనుటకు
ప్రయత్నించాడు. కాని దేవుని
ఆలోచన వేరేలా ఉంది.

దావీదు భార్యయైన
బత్షెబ తన కుమారుడైన
సొలోమోను రాజు కావాలని
అనుకొంది. అదోనియాను
గురించి ఆమె దావీదుకు
చెప్పగా దావీదు
నాయకులందరిని పిలిచి
సొలోమోనును రాజుగా
నియమించాడు.



ఇశ్రాయేలు ప్రజలు దావీదుమీద ఆనుకొనియున్నందున సొలొమోనుకు అదోనియాను గురించిన భయం లేకపోయింది. సొలొమోనును దేవుడే రాజుగా ఎన్నుకొన్నాడని దావీదు ప్రజలందరికి తెలియజేశాడు. కొంత కాలము తరువాత దావీదు మరణించాడు.





తాను చనిపోకముందు దావీదు సొలొమోనుతో మంచిరాజుగా ఎలా ఉండాలో దేవునికి ఎలా విధేయత చూపాలో చెప్పాడు. "నీవు చేయుపని అంతయు సఫలమగులాగున దేవుని మార్గములలో నడువమని" తన కుమారునికి చెప్పాడు. అప్పుడు దావీదు సింహాసనముపై సొలొమోను కూర్చొన్నాడు. అతని సింహాసనము స్థిరపరచబడింది.

ఒకరోజు రాత్రి దేవుడు కలలో సాలొమోనుకు ప్రత్యక్షమై "నేను నీకు దేనినిచ్చుట నీకిష్టమో దానిని అడుగమని" చెప్పాడు. నీవైతే దేనిని అడిగిఉండేవాడివి?



ప్రజలను పరిపాలించుటకు జ్ఞానమును ప్రసాదించమని సొలొమోను దేవుని వేడుకొన్నాడు. సొలొమోను విన్నపము దేవునికి ఎంతో నచ్చింది. తాను దేవునియొద్ద ఏమికావాలని కోరుకొన్నాడో దానిని సొలొమోను పొందుకొన్నాడు. దానితో పాటుగా ఐశ్వర్యమును ఘనతను కూడా దేవుడు సొలొమోనుకు అనుగ్రహించాడు.





సొలొమోనుకు దేవుడు  ప్రసాదించిన
జ్ఞానమును ప్రజలు తెలుసుకొనుటకు
ఎక్కువకాలము పట్టలేదు. ఒక దినమున
ఇద్దరు స్త్రీలు ఒక చిన్నబిడ్డతో రాజు ముందుకు
వచ్చారు. వారిలో ఒక స్త్రీ రాజుతో –"ఈమె బిడ్డ
రాత్రి చనిపోగా నేను నిద్రించుచున్నప్పుడు
బ్రదికియున్న నాబిడ్డను తీసికొని చనిపోయిన
బిడ్డను నా కౌగిటిలో ఉంచింది" అని ఫిర్యాదు
చేసింది. అప్పుడు రెండవ స్త్రీ– అదికాదు;
బ్రదికియున్నది నా బిడ్డ చచ్చినదే
దాని బిడ్డ అని వాదింపసాగింది.
బ్రదికియున్న బిడ్డకు నిజమైన
తల్లి ఎవరో రాజు ఎలా
తెలుసుకోగలడు?

అప్పుడు రాజు "కత్తిని తెమ్మని ఆజ్ఞయియ్యగా" వారు రాజు సన్నిధికి కత్తిని తెచ్చారు. ఈ కత్తితో రాజు ఏమి చేయబోతున్నాడని నీవనుకుంటున్నావు?



అప్పుడు రాజు "బ్రదికియున్న బిడ్డను రెండుభాగములుగా చేసి చెరిసగము ఇవ్వమని చెప్పాడు." అంతట బ్రదికియున్న బిడ్డయొక్క తల్లి బిడ్డ విషయమై పేగులు తరుగుకొనిపోయినదై, రాజునొద్ద- "బిడ్డను ఎంతమాత్రము చంపక దానికే యిప్పించుమని మనవిచేసింది."



కాని ఆ రెండవ స్త్రీ "నాదైనను
దానిదైనను కాకుండ బిడ్డను
రెండు భాగములుగా చేసి
చెరిసగము చేయమని చెప్పింది."





అందుకు రాజు– "బిడ్డను ఎంత మాత్రమును చంపక మొదటిదానికియ్యుడి అని ఆజ్ఞాపించి దాని తల్లి అదేఅని తీర్పుతీర్చాడు." అంతట ఇశ్రాయేలీయులందరును రాజు తీర్చిన తీర్పునుగూర్చి విని న్యాయము విచారించుటకు రాజు దైవజ్ఞానము నొందినవాడని గ్రహించి అతనికి భయపడ్డారు.

ఇశ్రాయేలు ప్రజలు దేవుని ఆరాధించుటకు
స్థలము లేనందున దేవునికి ఒక మందిరమును
కట్టుటకు దావీదు ఆలోచించాడు. కాని దేవుడు
దావీదుతో- "నీ కుమారుడు నా నామము
కొరకు మందిరమును కట్టిస్తాడు" అని చెప్పాడు.
కనుక సొలొమోను యెరూషలేములో గొప్ప
దేవాలయమును
కట్టనారంభించినాడు.



మందిర నిర్మాణమును
పూర్తిచేయుటకు ఏడు
సంవత్సరములు పట్టింది.
సొలొమోను దేవాలయమును
దేవునికి ప్రతిష్ఠించే దినమున
ప్రజలందరూ కూడివచ్చారు.



ప్రార్థించిన తరువాత రాజు
ప్రజలు కలసి దేవునికి బలులను
అర్పించి రెండువారములు
ఉత్సవము చేశారు.



ఇది జరిగిన తరువాత దేవుడు మరలా సాలొమోనుకు ప్రత్యక్షమై ఇశ్రాయేలీయులు తనకు విధేయత చూపినంత కాలము వారిని ఆశీర్వదిస్తానని వాగ్దానము చేశాడు.





కాని విచారకమైన విషయమేమిటంటే, తరువాతి కాలములో సొలొమోను గాని ప్రజలు గాని దేవునికి విధేయత చూపలేదు. మరియు రాజు అనేక మంది అన్యస్త్రీలను వివాహము చేసుకొన్నాడు. వారు అతని హృదయమును విగ్రహముల వైపు త్రిప్పగా అతని తండ్రియైన దావీదు హృదయమువలె అతని హృదయము దేవునియెడల యదార్థముగా లేకపోయింది.



సొలొమోను దేవునికి అవిధేయత చూపగా అతని సేవకుడైన యరొబాము ఒక వింతైన అనుభవమును పొందుకొన్నాడు. ఒక ప్రవక్త యరొబాముతో- దేవుడు సొలొమోను రాజ్యమును రెండుగా విభాగించి నీకు పది గోత్రములమీద నిన్నురాజుగా చేస్తాడు అని చెప్పాడు. ఈ సంగతి సొలొమోనుకు తెలియగా యరొబాము ప్రాణభయముతో ఐగుప్తు దేశమునకు పారిపోయాడు.





రాజైన సొలొమోను చనిపోగా
అతని కుమారుడైన రెహబాము
ప్రజలను అత్యధికమైన పన్నులచేత
బాధపెట్టాడు. పదిగోత్రముల
ప్రజలు రాజుకు ఎదురు తిరిగి
తమపై యరొబామును రాజుగా
చేసుకొన్నారు. ప్రవక్త చెప్పిన మాట
ప్రకారముగా సొలొమోను
గొప్పరాజ్యము రెండుగా
విభజింపబడింది. దేవుడు
అవిధేయతను
సహించలేడు.

జ్ఞానియైన సొలోమోను రాజు

ఈ కథను మనము బైబిలులో

1 రాజులు 1-12 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము. ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.